క్లుప్తంగా

సీఎం జగన్‌తో రామనాథం బాబు భేటీ



సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రావి రామనాథంబాబు, కుటుంబ సభ్యులు

పర్చూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. అనంతరం రామనాథం బాబు పుష్పగుచ్ఛం అందజేశారు. డీసీఎంఎస్ చైర్మన్ రావి పద్మావతి, రావి లీలాకృష్ణ పాల్గొన్నారు.

53 మద్యం బాటిళ్లు సీజ్

చినగంజాం: మండలంలోని పెదగంజాం పల్లె పాలెంలో 53 మద్యం క్వార్టర్ బాటిళ్లను పోలీసులు గురువారం రాత్రి పట్టుకొని సీజ్ చేశారు. ఎస్‌ఐ కట్టా అనూక్ గ్రామానికి చెందిన అవనిగడ్డ తులశమ్మను శుక్రవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్ల పంపిణీ



మల్లాయపాలెంలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న చైతన్య

అద్దంకి: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం పట్టణంలోని నాలుగో సచివాలయ పరిధిలోని 7వ వార్డులో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. పింఛన్లు పోతున్నాయని టీడీపీకి చెందిన వారు ప్రచారం చేస్తున్నారన్నారని.. నిజమైన లబ్ధిదారుకు పింఛన్ పోవడం లేదన్నారు. టీడీపీ హయాంలో నిబంధనలు పెట్టి అమలు చేయలేదా? అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేసేలా అందరూ సహకరించాలని కోరారు. మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేశు పద్మేశ్, పార్టీ పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, పూనూరి నరేంద్ర, పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, వలంటీర్లు, మునిసిపల్ అధికారులు, పాల్గొన్నారు.

ఆర్‌బీకే, మురుగు కాలువలు ప్రారంభం

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం పాతమల్లాయపాలెంలో రూ. 21.8 లక్షలతో నిర్మించి రైతు భరోసా కేంద్రం, 51.57 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్స్ కల్వర్టుల శిలాఫలకాలు ఆవిష్కరించి వాటిని ప్రారంభించారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఏసీపీపీ కుమారి, పీఆర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు హనుమంతరావు, గిరినాయక్ మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షులు ఐవీ సుబ్బారెడ్డి, కెరాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, సర్పంచ్ రాఘవరావు, మాజీ సర్పంచ్ అంబారెడ్డి బాలకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నేతలు పాల్గొన్నారు

ఆమంచిని కలిసిన డీఎస్పీ



ఆమంచి కృష్ణమోహన్‌కు అభినందనలు తెలుపుతున్న డీఎస్పీ శ్రీకాంత్

పర్చూరు: నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను చీరాల డీఎస్పీ శ్రీకాంత్ పందిళ్లపల్లిలోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

నిర్మాణానికి చర్యలు

చినగంజాం: ప్రభుత్వ భవనాల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి జాలిరెడ్డి సూచించారు. గురువారం సంతరావూరులో సచివాలయ భవనం, హెల్త్ సెంటర్, ఆర్బీకే భవనాలు నిర్మాణాలు ఆగిపోవడంతో పరిశీలించి సూచనలు చేశారు. ఎంపీడీఓ డి. విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ కె. స్వరూపరాణి పాల్గొన్నారు.

సంక్రాంతి విశిష్టతతో భగవద్గీత ప్రచారం



దగ్గుబాడులో భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న సభ్యులు

దగ్గుబాడు (కారంచేడు): సంక్రాంతి పండగను పురస్కరించుకొని గురువారం మండలంలోని దగ్గుబాడు గ్రామంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతను తెలియజేశారు. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల ఆధ్యాత్మిక 100 రకాల త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక దొనకొండ అధ్యక్షుడు ఏడుకొండలు, చెన్నకేశవులు, శివశంకర్, సాయినాథ, కె. గోపి, రాజేశ్వరి, అరుణ, నారాయణమ్మ పాల్గొన్నారు.

చీరాల టౌన్: త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాలతో పాటు పట్టణంలోని పలు వసతి గృహాలను త్రైత సిద్ధాంతం ప్రభోదనా సమితి, ఇందు జ్ఞాన వేదిక ప్రతినిధులు పరిశీలించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతలను తెలుసుకోవాలన్నారు.

చీరాల అర్బన్: సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆర్డీఓ పి.సరోజిని అన్నారు. రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం రేపు

పర్చూరు: చెరుకూరులోని నేరేళ్ల సుబ్బయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

పెన్షనర్ల సంఘానికి విరాళం

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు పెన్షనర్ల అసోసియేషన్ సభ్యుడు, పంగులూరు గ్రామానికి చెందిన కొమ్మినేని సుధాకర్ ఇటీవల మరణించడంతో ఆయన జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష్మీసతీష్, కుటుంబ సభ్యులు పెన్షనర్ల సంఘానికి రూ. 10 వేల విరాళం అందజేశారు. వారికి సంఘం కార్యదర్శి కరి కమలేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

క్లాప్ మిత్రలకు దుస్తుల పంపిణీ

పర్చూరు: మండల పరిధిలోని నూతలపాడు సచివాలయంలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలకు గురువారం ఈఓఆర్డీ సుధాకర్ దుస్తులు పంపిణీ చేశారు. దుస్తులతో పాటు కొబ్బరినూనె డబ్బాలు, సబ్బులు, పాదరక్షలు అందించారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ

చీరాల టౌన్: చిన్నారులు, ప్రజల ఆరోగ్య స్థితిగతులను రికార్డుల్లో నమోదు చేయాలని పీహెచ్‌సీ వైద్యులు శ్రీదేవి సూచించారు. గురువారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు.

నేడు టీటీడీ కల్యాణ మండపం శంకుస్థాపన

పర్చూరు: మండల పరిధిలోని నూతలపాడులో నూతనంగా నిర్మించబోతున్న టీటీడీ కల్యాణమండపం శంకుస్థాపన శుక్రవారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలోని వారు గురువారం తెలిపారు. టీటీడీ దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణ, మంత్రి మేరుగ నాగార్జున, రీజనల్ కోఆర్డినేటర్లు బీదమస్తాన్‌రావు, భూమన కరుణకరరెడ్డి, బాపట్ల అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ, ప్రకాశం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీ నందిగం సురేష్, పాల్గొంటున్నారని తెలిపారు.

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీ

వేటపాలెం: వాసవీ వీక్లబ్స్, సంతూర్ సంయుక్తంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి ముగ్గుల పోటీల్లో మొత్తం 60 మంది మహిళలు పాల్గొన్నారు. దీంతో ముందస్తు సంక్రాంతి పండగను తలపించేలా ముగ్గులను తిలకించారు.

హెచ్‌ఐవీ పరీక్షలపై అపోహలు వద్దు

మేదరమెట్ల: ప్రతి ఒక్కరూ వ్యక్తి గత ఆరోగ్యం గురించి తెలుసుకోవడం మంచిదని ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రోగ్రాం మేనేజర్ రంగారావు అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల హెల్ప్ టీఐ గురువారం సందర్శించి మాట్లాడారు. హెచ్‌ఐవీ రక్త పరీక్షలపై నెలకొన్న అపోహలు తొలగించాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలపై ఉందన్నారు. ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు ఎయిడ్స్ నియంత్రణ మండలితో కలిసి అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీసాగర్, మేనేజర్ శోభారాణి, ఔట్‌రిచ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

జే.పంగులూరు: రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని అలవలపాడు క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన నీలం హనుమంతురావు మేదరమెట్ల వెళ్ళి మందులు తీసుకొని జాతీయ రహదారిపై తిరిగి స్వగ్రామం స్తున్నాడు. టూవీలర్‌పై జాతీయ రహదారి మీదగా అలవలపాడు రోడ్డు వైపు వెళుతున్నాడు. ఈ సమయంలో మార్టూరు నుంచి ఒంగోలు వైపు వెళుతున్న టూవీలర్ బలంగా ఢీ కొంది. దీంతో వృద్ధుని కుడికాలు విరిగి ఎముకలు బయటకు వచ్చాయి. 108 సిబ్బంది క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

పంట కోత ప్రయోగాలతో రైతులకు మేలు

వేటపాలెం: పంట కోత ప్రయోగాలతో రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయశాఖ చీరాల ఏడీఏ ఎస్. ఉషారాణి అన్నారు. కొత్తపేటలో ఖరీఫ్-2022 సంబంధించిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పొలంల పంట కోత ప్రయోగం గురువారం నిర్వహించారు. ఏఓ ఐ. కాశీవిశ్వనాథ్, ఏఈఓ ఎం. గోపీకృష్ణ, రామారావు, శివనాగబాబు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

అద్దంకి రూరల్: కలవకూరు సమీపంలోని పొలాల్లో కోడి పందేలు కాస్తున్నారన్న సమాచారంతో ఎస్‌ఈబీ ఎస్సై శ్రీనివాసరావు గురువారం సిబ్బందితో దాడి చేశారు. 5గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి 2 కోళ్లను, రూ. 1420 నగదును ఎస్సై స్వాధీనం చేసుకున్నారు.

విద్యుత్ విజిలెన్స్ దాడులు

వేటపాలెం: గ్రామంలో విద్యుత్ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. హైమావతి ఆధ్వర్యంలో గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. 72 మంది అధికారులు, సిబ్బంది.. 3073 విద్యుత్ సర్వీసులకు తనిఖీలు నిర్వహించారు. అందులో 95 సర్వీసులకు సంబంధించి తాము అనుమతి తీసుకొన్న లోడు కంటే ఎక్కువ లోడు వాడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరి వద్ద రూ. 6.09 లక్షల అపరాధ రుసుం వసూలు చేసినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తిస్తే 9440812198, 9440812359, 7382623185 నంబర్లకు తెలియజేయాల్సింగా కోరారు.

‘ఆమంచి’ స్వాగతానికి భారీ ఏర్పాట్లు

కారంచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్తగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్న చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్‌కు కారంచేడు వద్ద ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. కారంచేడు నుంచి ఎంపీపీ వాసుబాబు ఆధ్వర్యంలో సుమారు 100 కార్లు, 500 బైక్‌లతో భారీ ర్యాలీగా వేటపాలెం మండలం పందిళ్ళపల్లి ఆమంచి ఇంటి నుంచి తీసుకురానున్నామన్నారు. ఆలాగే గ్రామంలోని ఆర్‌సీఎం చర్చి ఆర్చి వద్ద క్రేన్ సాయంతో ఆమంచికి గజమాలను వేసే ఏర్పాట్లు చేశామన్నారు. అక్కడే జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ఆమంచి హారతులు పట్టి, వీర తిలకం దిద్దటానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జెడ్పీటీసీ యార్లగడ్డ రజనీశ్రీనివాసరావు, మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, కారుమూడి సుబ్బారెడ్డి, ముల్లా నూర్ అహ్మద్, అన్ని గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

చినగంజాం: జాతీయ యువజన దినోత్సవాన్ని మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వాల్మీకి సేవాశ్రమంలో భారత్ నిర్మాణ్ వలంటీర్ ఈ గోవింద స్వామి ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వృద్ధులకు సేవలందిస్తున్న యువకుడు జి. సోమయ్యను సత్కరించారు.

అద్దంకి రూరల్: పట్టణ బీజేపీ అధ్యక్షుడు షేక్ కాలేషాబాబు ఆధ్వర్యంలో గురువారం స్వామివేకానంద జయంతి నిర్వహించారు. కాకాని హర్షవర్ధన్, భావన్నారాయణ పాల్గొన్నారు.

పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

చీరాల అర్బన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో 2022-23 విద్యాసంవత్సరానికి పీజీ కోర్సుల్లో చేర్పించేందుకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ సి.హెచ్ రమణమ్మ గురువారం తెలిపారు. ఎంకాం, ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్), ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) కోర్సుల్లో చేరే వారు తమ ర్యాంకు కార్డు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

జగనన్న తోడుకు 392 మంది ఎంపిక

బల్లికురవ: ప్రభుత్వం చిరువ్యాపారులకు చేయూతనిచ్చేందుకు ప్రవేశపెట్టిన జగనన్న తోడు మండలంలోని 392 మంది ఎంపికతో బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం బి. సురేంద్రబాబు గురువారం తెలిపారు. తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసేవారిని గ్రామాల వారీగా ఎంపికతో రుణాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జె.పంగులూరు: అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ జీవీఎస్‌ఆర్‌సీ ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేకాధికారి జీవీఎస్‌ఆర్‌సీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేశారు. డీఈ శర్మ, ఎంపీడీఓ రమణమూర్తి, హౌసింగ్ జేఈ కిషోర్, ఏపీఓలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 2కే రన్

చీరాల రూరల్ : జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని భారతీయ జనతా యువమోర్చా చీరాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో 2 కే రన్ నిర్వహించారు. స్థానిక ఎన్‌ఆర్‌అండ్ పీఎం హైస్కూలు ప్రారంభం అయింది. విజేతలకు బహుమతులను అందజేశారు. మువ్వల వెంకట రమణారావు, బండారుపల్లి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.